బెదిరించి దుర్భాషలాడినందుకు కార్పొరేటర్ తనయుడిపై కేసు

ముషీరాబాద్/సికింద్రాబాద్, జూలై 3: ఓ భవన నిర్మాణానికి సంబంధించి పరిశీలనకు వచ్చిన జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని బెదిరించి దుర్భాషలాడిన ఓ కార్పొరేటర్ తనయుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారాసిగూడ పోలీసుల కథనం ప్రకారం.. టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ విభాగం చైన్‌మెన్ జగన్, న్యాక్ ఇంజినీర్‌లు అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ గుండు సమీపంలో ఉన్న ఓ భవన నిర్మాణాన్ని పరిశీలించేందుకు వెళ్లారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కొలతలు తీసుకుంటుండగా.. కార్పొరేటర్ సునీత అనుచరుడు శివ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది జగన్‌కు ఫోన్ చేసి అక్కడికి ఎందుకు వెళ్లారంటూ దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. కొద్ది సేపటికి కార్పొరేటర్ తనయుడు తరుణ్ కూడా జగన్‌కు ఫోన్ చేసి దుర్భాషలాడారు. సదరు భవనం వద్దకు తనకు తెలియకుండా ఎలా వెళ్లావని తీవ్రంగా మండిపడ్డారు. దీంతో జగన్ వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తనను బెదిరించి, విధులకు ఆటంకం కలిగించిన కార్పొరేటర్ తనయుడు తరుణ్, అతడి అనుచరుడైన శివపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఇంట్లో నుంచి.. మళ్లీ వెళ్లిపోయింది..

సైదాబాద్, జూలై 3: రెండు నెలల కిందట ఓ బాలిక ఇంట్లో నుంచి వెళ్లిపోతే.. పోలీసులు వెతికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇప్పుడు అదే బాలిక మళ్లీ ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సైదాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. సైదాబాద్‌లోని విష్ణునగర్‌లో పద్మావతి కాలేజీ సమీపంలో నివసించే గుండు కుర్మయ్య, యాదమ్మల కుమార్తె (16) సోమవారం మధ్యాహ్నం.. ఇంట్లో ఉతికిన బట్టలను ఆరవేసేందుకు ఆవరణలోని కాంపౌండ్‌లోకి వెళ్లింది. ఆ తర్వాత ఆ బాలిక ఎంతకీ తిరిగి ఇంట్లోకి రాలేదు. ఆమె కోసం వివిధ ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు బాలిక 2 నెలల కిందట కూడా ఇంట్లో నుంచి వెళ్లిపోతే.. పోలీసులే వెతికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మళ్లీ ఇప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై శివాజీ దర్యాప్తు చేపట్టారు.

మేక మాంసం ఇస్తామంటూ.. 60 లక్షలు వసూలు చేసి పరార్

వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ-పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి

మెహిదీపట్నం జూలై 3: బక్రీద్ పండుగ రోజు మేక మాంసం (హిస్సా) సరఫరా చేస్తామని చెప్పి నగర వ్యాప్తంగా అనేక మంది నుంచి 60 లక్షల రూపాయల నగదును వసూలు చేసి పరారైన ఓ ముగ్గురు సభ్యుల ముఠాను హబీబ్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి 23 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం మెహిదీపట్నంలోని దక్షిణ- పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి, అదనపు డీసీపీ అష్ఫాక్ అహ్మద్, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు కలిసి వివరాలను వెల్లడించారు. మల్లేపల్లి అన్వర్ ఉల్ ఉలూం కాలేజీ సమీపంలో ఉన్న కిద్మత్ ఫౌండేషన్ వారు మల్లేపల్లి ఆగాపురాకు చెందిన అబ్దుల్ బారి రహమాన్(37)ను బక్రీద్ పండుగ సందర్భంగా హిస్సా(మేక మాంసం) సరఫరా చేస్తామని సంప్రదించారు. పాతబస్తీ చందులాల్ బారాదరికి చెందిన మహ్మద్ నసీర్(30), బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ సన్‌సిటీ వద్ద పీఅండ్‌టీ కాలనీలో నివసించే మహ్మద్ జాఫర్ అహ్మద్(29), మహ్మద్ అష్వాక్(27)లు కిద్మత్ ఫౌండేషన్ ద్వారా ప్రతి ఏడాది జంటనగరాల్లో ముస్లింలకు మేక మాంసం సరఫరా చేస్తున్నారు. ఖుర్బానీ మాంసాన్ని బక్రీద్‌లో హిస్సాగా పిలుస్తారు. ఈ సంవత్సరం కూడా హిస్సాను సరఫరా చేస్తామంటూ జంట నగరాల్లో అనేక మంది నుంచి సుమారు 60 లక్షల రూపాయల నగదును వసూలు చేశారు. తీరా బక్రీద్ పండుగ రోజు పత్తా లేకుండా పోయారు. దీంతో మోసపోయామని గ్రహించిన ఆగాపురకు చెందిన అబ్దుల్ బారి రహమాన్ హబీబ్‌నగర్ పోలీసులకు జూన్ 17న ఫిర్యాదు చేశాడు. పోలీసులు అన్ని కోణాల్లో విచారించి, కిద్మత్ ఫౌండేషన్ పేరుతో ప్రజలను మోసం చేసిన ముగ్గురిని బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి 23 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

తల్లితో చనువుగా ఉంటున్నాడని.. మందలించినందుకు యువకుడిపై దాడి

గోల్నాక, జూలై 3: తన తల్లితో చనువుగా ఉంటున్నాడని హెచ్చరించినందుకు ఓ యువకుడిపై కొంతమంది దాడి చేసి గాయపర్చారు. ఈ వివరాలను అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ వెల్లడించారు. బాగ్ అంబర్‌పేటలో ఓ మహిళ కర్రీ పాయింట్ వ్యాపారం చేస్తున్నది. కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన షేక్ సలీం అలియాస్ బాషా (30) గత కొంత కాలంగా ఆ మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఇది గమనించిన ఆమె కుమారుడు చప్పటి రాకేశ్(23) వారిద్దరూ సన్నిహితంగా ఉన్న సమయంలో సెల్ ఫోన్లో వీడియో తీశాడు. తన తల్లితో మాట్లాడవద్దని మందలించాడు. దీంతో రాకేశ్ పై కక్ష పెంచుకున్న షేక్ సలీం అదే కర్నూలు ప్రాంతానికి చెందిన నలుగురు స్నేహితులైన షేక్ ఆలం బాషా, రాజు, నవీన్ ఉదయ్‌తో కలిసి గత జూన్ 29న రాకేశ్ ఇంట్లోకి చొరబడ్డారు. రాకేశ్‌పై దాడికి దిగి, తీవ్రంగా గాయపరచడంతో పాటు తన తల్లితో సన్నిహితంగా ఉన్న వీడియోలు ఉన్నాయనే అనుమానంతో ఒక ల్యాప్ టాప్‌తో పాటు 3 సెల్ ఫోన్లను చోరీ చేసి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ ఘటనలో ప్రధాన సూత్రధారిగా ఉన్న షేక్ సలీంను బుధవారం అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో అదుపులోకి తీసుకొని, అతడి వద్ద నుంచి కారు, ల్యాప్ ట్యాప్‌తో పాటు 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించారు. దాడికి పాల్పడ్డ మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఎయిర్‌పోర్టులో విస్తృత తనిఖీలు

శంషాబాద్ రూరల్, జూలై 3 : శంషాబాద్‌జోన్‌లో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు శంషాబాద్ పట్టణంలోని వివిధ హోటళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్టు శంషాబాద్ ఆర్‌జీఐఏ ఇన్‌స్పెక్టర్ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శంషాబాద్ డీసీపీ జోన్ పోలీసులు, డాగ్ స్క్వాడ్‌లతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశామని వివరించారు. దీంతో పాటు శంషాబాద్ పట్టణంలోని వివిధ హోటళ్లు, లాడ్జీలను తనిఖీ చేశామని చెప్పారు. ఎక్కడైనా అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు జరిగితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శాంతియుత వాతావరణానికి సహకరించండి

పీస్ కమిటీ సమావేశంలో సీపీ శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, జూలై 3 (నమస్తే తెలంగాణ): నగరంలో శాంతియుత వాతావరణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రానున్న బోనాలు, మొహరం పండుగలను పురస్కరించుకుని బుధవారం కమిషనరేట్‌లో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా నగరంలో శాంతియుత వాతావరణం నెలకొని ఉండే విధంగా కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. శాంతియుత వాతావరణం భవిష్యత్తులో కూడా కొనసాగేవిధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసు అధికారులతో సమావేశమవుతూ ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ముఖ్యంగా సంఘవిద్రోహ శక్తులు, అసాంఘిక శక్తులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేయాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీకృషన్ శర్మ, చీఫ్ పాట్రన్, ఆల్ జోన్ ప్రెసిడెంట్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్, నగర అదనపు పోలీసు కమిషనర్, కమిటీ చైర్మన్ విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్, హెడ్‌క్వార్టర్స్ అదనపు కమిషనర్ వి.సత్యనారాయణతో పాటు 50మంది ఆఫీస్ బేరర్స్, కమిటీ సభ్యులు, అన్ని జోన్‌ల డీసీపీలు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి.. కేసు నమోదు

గోల్నాక, జూలై 3: బాలికకు మాయమాటలు చెప్పి పలు మార్లు లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అంబర్‌పేట పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం...అంబర్‌పేట చెన్నారెడ్డినగర్‌కు చెందిన ఓ బాలిక (14) స్థానిక స్కూల్లో 8వ తరగతి చదువుతున్నది. ఈమె తండ్రి ఎలక్ట్రీషియన్‌గా.. తల్లి ఓ ప్రైవేటు దవాఖానలో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. రెండేండ్ల కిందట ఏపీ పల్నాడు జిల్లా రెంట చింతల మండలానికి చెందిన డేవిడ్ (30) అతడి భార్యతో కలిసి అంబర్ పేటకు వచ్చాడు. వీరు బాలిక ఇంటి పక్కనే కిరాయికి ఉంటున్నారు. డేవిడ్ మొబైల్ టెక్నీషియన్‌గా పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు.. కాగా, ఇంటి పక్కనే ఉన్న బాలికపై గత కొంత కాలంగా కన్నేసిన డేవిడ్ మాయమాటలు చెప్పి లోబరుచుకున్నాడు. తన భార్య గర్భం దాల్చి పుట్టింటికి వెళ్లడంతో ఇదే అదునుగా భావించి గత రెండు నెలలుగా బాలికపై పలు మార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇది గమనించిన బాధిత బాలిక తల్లి నిలదీయడంతో కూతురు అసలు విషయం తెలిపింది. దీంతో బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ డేవిడ్‌పై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి.. బుధవారం రిమాండ్‌కు తరలించారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

చిక్కడపల్లి, జూలై 3: ఇంట్లో గొడవలతో ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చిక్కడపల్లి వివేక్‌నగర్‌కు చెందిన నాగరాజు(38)ఆటో డ్రైవర్. అతడి భార్య పద్మ.. ముగ్గురు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు. కాగా, నాగరాజు కొద్ది రాజులుగా పని మానేసి ఇంట్లో ఉంటున్నాడు. మంగళవారం భార్య పద్మతో గొడవ జరిగింది. తర్వాత నాగరాజు రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో సాయంత్రం భార్య డోర్ తీసే ప్రయత్నం చేసింది. తలుపు బద్దలు కొట్టి చూసే సరికి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని నాగరాజు కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసును ఎస్సై నాగరాజు దర్యాప్తు చేస్తున్నారు.

మానసిక వ్యాధితో బాధపడుతూ.. మహిళ బలవన్మరణం

దుండిగల్, జూలై 3: మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన పొంగాటి లావణ్య(40), కృష్ణ దంపతులు. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. దంపతులు షాపూర్‌నగర్ మార్కెట్‌లో బట్టలషాపు నిర్వహిస్తున్నారు. అయితే, లావణ్య ఐదారు ఏండ్లుగా మానసిక వ్యాధి (డిప్రెషన్)తో బాధపడుతున్నది. ఈ క్రమంలో గడిచిన నాలుగైదు రోజులుగా భర్తతో కలిసి దుకాణానికి వెళ్లకుండా ఇంటివద్దనే ఉంటుంది. బుధవారం ఉదయం కృష్ణ ఒక్కడే దుకాణానికి వెళ్లాడు. మధ్యాహ్నం కూడా ఇద్దరు కలిసి భోజనం చేశారు. అనంతరం దుకాణం వెళ్లిన కృష్ణ సాయంత్రం 5 గంటలకు లావణ్యకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానించిన ఇంటికి వచ్చి చూడగా.. ఇంటికి తాళం వేసి ఉంది. ఆందోళనకు గురైన అతడు పరిసర ప్రాంతాల్లో వెతికాడు. అదే సమయంలో సూరారం కట్టమైసమ్మ (లింగం) చెరువులో మహిళ దూకి మరణించినట్లు తెలుసుకుని అక్కడకు వెళ్లి చూడగా.. అది లావణ్య మృతదేహంగా గుర్తించారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, లావణ్య గత ఆరు నెలల కిందట ఇదే విధంగా కట్టమైసమ్మ చెరువులో దూకేందుకు యత్నించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

లేటు వయసులో ప్రేమికుడి వేధింపులు

వెంగళరావునగర్, జూలై 3 : ఆమెకు 40.. అతడికి 57 ఏండ్లు.. తన కార్యాలయంలో పని చేసే ఉద్యోగినితో పరిచయం ఏర్పడి ఇద్దరు కలిసి మెలిసి తిరిగారు. అయితే, ఇటీవల కొన్ని అభిప్రాయ భేదాలు రావడంతో అతడిని ఆమె దూరం పెట్టింది. ఉద్యోగం కూడా మానేసింది. వారిద్దరూ అన్యోన్యంగా ఉన్నప్పుడు తీసుకున్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని ప్రియుడు బెదిరింపులకు గురి చేస్తున్నాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. సనత్‌నగర్‌కు చెందిన దేవేందర్ యాదవ్(57)కు వెస్ట్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో రియల్ ఎస్టేట్ కార్యాలయం ఉన్నది. తన కార్యాలయంలో పని చేసే 40 ఏండ్ల మహిళా ఉద్యోగినితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి మెలిసి తరిగారు. కొంత కాలానికి అభిప్రాయ భేదాలు రావడంతో ఆమె ఉద్యోగం మానేసింది. తనతో సంబంధాన్ని కొనసాగించాలని ప్రియుడు పట్టుబట్టినా..అందుకు ఆమె నిరాకరించింది. దీంతో సన్నిహితంగా ఉన్న సమయంలో తీసుకున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరింపులకు గురి చేశాడు. ప్రియుడి వేధింపులపై బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులకు సెల్‌ఫోన్‌ల అప్పగింత

బండ్లగూడ, జూలై 3: ఫోన్ పోగొట్టుకున్న వారు వెంటనే ప్రభుత్వ వెబ్‌సైట్ WWW.CEIR.GOV.IN లో దరఖాస్తు చేసుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో చోరీకి గురైన 24 సెల్‌ఫోన్‌లను రాజేంద్రనగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గంగధర్ రికవరీ చేసి ఏసీపీ శ్రీనివాస్ సమక్షంలో బాధితులకు అప్పగించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మ, కానిస్టేబుల్ రాజు, బాలకృష్ణ, మహేందర్, శంకరయ్య, రఫీక్, అనిల్‌ను అభినందించారు.

డాల్ఫిన్ డెవలపర్స్‌లో ప్రమాదం

మెటీరియల్ లిఫ్టింగ్ మిషన్ తెగి.. మృతి చెందిన కార్మికుడు

దుండిగల్, జూలై 3: భవననిర్మాణ సంస్థ నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నది. కార్మికుల ప్రాణాల రక్షణకు ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టకుండానే నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. దీంతో ఓ కూలీ జీవితం గాల్లో కలిసింది. వైరు తెగడంతో మెటీరియల్ లిఫ్టింగ్ మిషన్ కూలీపై పడి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. నిర్మాణ సంస్థ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిన ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, రాయికోడ్ మండలం, హస్నాబాద్‌కు చెందిన రాములు(56), రుక్కమ్మ దంపతులు. వీరికి ముగ్గురు కొడుకులు ఉన్నారు. కొన్నేండ్ల కిందట కుటుంబసభ్యులతో కలిసి రాములు బతుకుదెరువు కోసం వలస వచ్చి శేరిలింగంపల్లిలోని అశోక్‌నగర్‌లో నివాసముంటున్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవితాన్ని వెళ్లదీస్తున్నారు. రాములు తన పెద్ద కొడుకుతో కలిసి గత రెండేండ్లుగా బాచుపల్లిలోని కౌసల్యకాలనీలో డాల్ఫిన్స్ డెవలపర్స్ నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్స్‌లో నిర్మాణ కూలీగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం సదరు నిర్మాణ సంస్థకు చెందిన బ్లాక్ బీ– అపార్ట్‌మెంట్ 6వ అంతస్తులో బ్రిక్స్ పనులు నడుస్తుండగా.. కింద ఉన్న రాములు మెటీరియల్ లిఫ్టింగ్ మిషన్‌లో సిమెంట్ ఇటుకలు వేసి మిషన్ ద్వారా పైకి పంపిస్తుండగా వైర్ తెగిపోయింది. దీంతో కింద ఉన్న రాములు తలపై మిషన్‌తో పాటు ఇటుకలు పడటంతో తల పగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అయితే, రాములు కొన ఊపిరితో ఉన్నట్లు భావించిన తోటి కార్మికులు వెంటనే సమీపంలోని ఎస్ఎల్‌జీ వైద్యశాలకు తరలించారు. భవన నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతోనే రాములు మరణించాడని, తగిన పరిహారం చెల్లించేంత వరకు మృతదేహాన్ని కదలనీయమంటూ మృతుడి కుటుంబసభ్యులు పట్టుబట్టారు. చివరకు ఇరువర్గాల మధ్య సయోధ్య కుదరడంతో మృతదేహం తరలింపునకు అంగీకరించారు.

కనబడని భద్రతా చర్యలు...

బాచుపల్లి సర్వేనంబర్ 309 పార్టులోని 7889.79 స్క్వేర్ మీటర్ల విస్తీర్ణంలో బహుళ అంతస్తుల భవనాలను (రెసిడెన్షియల్) నిర్మించేందుకు జి. బాబురావు అండ్ అదర్స్ పేరిట 2020లో హెచ్ఎండీఏ నుంచి డాల్ఫిన్ డెవలపర్స్ అనుమతులు తీసుకున్నారు. ఇందులో ఏ బ్లాక్‌లో జీ+4 అంతస్తులకు, బీ- బ్లాక్‌లో జీ+5అంతస్తులకు అనుమతులు పొందారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ సెట్‌బ్యాక్‌ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలుస్తుంది. అదేవిధంగా.. నిర్మాణ సమయంలో కార్మికుల ప్రాణాల భద్రతకు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే పనులు చేయిస్తున్నట్లు బుధవారం జరిగిన ఘటనతో తేటతెల్లమైంది. తోటి కార్మికులు సైతం నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం కారణంగానే రాములు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని పేర్కొనడం గమనార్హం. కనీసం కార్మికుల తలకు సేఫ్టీ హెల్మెట్ కూడా ఇవ్వలేదని పేర్కొంటున్నారు. అయితే, సదరు నిర్మాణ సంస్థ కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడిదని తెలుస్తుంది.

సైట్ విజిట్‌కు తీసుకెళ్లి వివస్త్రను చేసి..

మియాపూర్, జూలై 3 : మియాపూర్ పరిధిలోని ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేస్తున్న యువతిపై తోటి ఉద్యోగులే లైంగికదాడి యత్నానికి పాల్పడిన ఘటన చోటు చేసుకున్నది. బాధితురాలు, పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లాకు చెందిన ఓ యువతి(24) ఉప్పల్‌లో నివాసముంటూ మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ విభాగంలో ట్రైనీగా ఇటీవలే ఉద్యోగంలో చేరింది. కాగా, అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పని చేస్తున్న సంగారెడ్డి , జనార్దన్‌లు సైట్ విజిట్ పేరుతో సదరు యువతిని జూన్ 30 మధ్యాహ్నం 12 గంటల సమయంలో మియాపూర్‌లోని ఓ హాస్టల్ నుంచి కారులో తమ వెంట యాదగిరిగుట్టకు తీసుకెళ్లారు. సమావేశం పూర్తయిన అనంతరం రాత్రి 9 గంటల సమయంలో యువతితో కలిసి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. 10.30 గంటల సమయంలో ఓ నిర్మాణంలో ఉన్న భవనం వద్ద కారు మరమ్మతుకు గురైందంటూ నిలిపేశారు. ఏదైనా తినాలని యువతిని అడగ్గా ఆమె తిరస్కరించింది. కనీసం కూల్ డ్రింక్ తాగమంటూ, స్వీట్ తినమంటూ ఇచ్చారు. అప్పటికే వాటిలో మత్తు మందు కలిపి యువతికి ఇచ్చారు. వాటిని తీసుకున్న అనంతరం సదరు యువతి మత్తులోకి జారుకుంది. యువతిని వివస్త్రను చేసి ఇరువురు లైంగికంగా వేధించి, తీవ్రంగా కొట్టారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో సదరు యువతిని శ్రీలక్ష్మి హాస్టల్ వద్ద సంగారెడ్డి, జనార్దన్‌లు వదిలి వెళ్లారు. తనపై జరిగిన లైంగిక దాడి ఘటనపై ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ సీఐ దుర్గా రామలింగ ప్రసాద్ తెలిపారు. నిందితులు సంగారెడ్డి, జనార్దన్‌ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. కంపెనీ ఉద్యోగినిపై సహచర ఉద్యోగులే ఇంతటి దారుణానికి ఒడిగట్టారు. సైట్ విజిట్ పేరిట పెద్ద సంఖ్యలో వినియోగదారులను సైతం సదరు కంపెనీ ఉద్యోగులు దూర ప్రాంతానికి తీసుకెళుతుంటారు. వారిపైనా ఇలాంటి ఘాతుకాలకు ఏమైనా పాల్పడ్డారా.? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జీవో నంబర్ 60ను సక్రమంగా అమలు చేయాలి


డీఎంఈ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటీయూసీ నేతలు

సుల్తాన్‌బజార్, జూలై 3: ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టడంతో పాటు కార్మికులకు జీవో నంబర్ 60ని సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు పేర్కొన్నారు. బుధవారం కోఠిలోని డీఎంఈ కార్యాలయం ఎదుట భారీ స్థాయిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారన్నారు. 2022లో టెండర్ పిలిచిన సమయంలో జీవో నంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లిస్తామని తెలిపారు. కాగా, జీవో నంబర్ 60 ప్రకారం రూ.13,600 జీతం రావాల్సి ఉండగా, ఆ వేతనం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దవాఖానల్లో అమలు కావడం లేదని వాపోయారు. గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రుల్లో పడకలకు సరిపడా కార్మికులను నియమించకుండా.. తక్కువ మంది కార్మికులతో పని చేయిస్తూ పని భారాన్ని పెంచుతున్నారని వాపోయారు. కనీస వేతనాలు సైతం అమలు చేయకుండా పని చేయించుకుంటున్న వారిపై కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలంటూ వినతి ప్రతం అందజేశారు. కార్మికులకు రూ.3,200 పీఎఫ్ జమ చేయాల్సి ఉండగా.. కేవలం రూ.155 మాత్రమే జమ చేస్తూ ఆ డబ్బులు సైతం కాంట్రాక్టర్లు తింటున్నారని అధికారుల దృష్టికి వారు తీసుకొచ్చారు. కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లేందుకైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు, ఎం. లక్ష్మీబాయి, హసీనాబేగం, పి.సురేశ్, ఎస్. కిష్టమ్మ, సిర్రా దేవేందర్, వినోద, జె.లక్ష్మి, సర్వేశ్వర్, మదన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 7 జులై–అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్–చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్–కాశీయాత్ర, 10 డిసెంబర్–రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★ 1 లక్షకే 121 గజాల ప్లాట్... పండ్ల మొక్కలతో, హైవే రోడ్‌కు 5 Km., 100 ఎకరాల మెగా వెంచర్, స్పాట్ రిజిస్ట్రేషన్, తక్కువ ధర వున్నప్పుడే కొనండి, నారాయణఖేడ్. Cont: 8500664291. NT-325865

★ DTCP Approved Golf Resort Sandalwood Farm Plots, Near Aleru & Salvapur, 120, 240 Sq.yard Plots, Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

★ ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★ వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★ మీ పిల్లల బంగారు భవిష్యత్ కొరకు... అతి తక్కువ ధరకే ప్లాట్... నెల EMI పద్ధతిలో... 1 గుంట భూమి రూ. 2,40,000/-, స్పాట్ రిజిస్ట్రేషన్, జేడికల్ రామాలయం దగ్గరలో, యాదగిరిగుట్ట @ ఆలేరు. Cont: 8179608180. NT-325859

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

PLOT FOR SALE

★ బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★ FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★ గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★ 39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. NT-328267

CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

WANTED

jobs Apply Now!

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★ దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★ అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★ రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్: 9603849814, 6305680989. NT-326016

★ అజీజ్ నగర్ సమీపాన ఉన్న ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్లు, డైనింగ్ సూపర్‌వైజర్లు, హెల్పర్లు, స్వీపర్లు కావలెను. Ph: 9849079995, 9848503670. NT-328270

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899. NT-325755-All

CHANGE OF NAME

★ I, JANGAM SHARADA (Old Name), D/o. Jangam Mallesham, R/o. H.No. 10-20, Srinagar Colony, Balaji Nagar, Jawahar Nagar Municipal Corporation, Mandal: Kapra, Dist: Medchal-Malkajgiri, Telangana. Declare that I have Changed My Name as MEKA LALITHA (New Name), W/o. LateMeka Ramesh. NT-325864

★ I, SANDEEP LONKAR, S/o. Namdeo Lonkar, R/o. Flat No. 101, Atharva Avaas, Shilpa Enclave, Chandanagar, Hyderabad-500 050 have Changed My Name to SANDEEP NAMDEO LONKAR. NT-36024

★ I, SURESH J, S/o. Jeejula Durgaiah, Plot No. 34, 45, 46, Sri Sai Enclave, Dammaiguda, Medchal-Malkajgiri, Telangana. I have Changed My Name as JEEJULA SURESH BABU. NT-325864

★ I, ANKESH KEWAL JAIN, R/o. 1-1-75, Behind Canara Bank, Gandhi Nagar, Hyd., T.S-500 080. Changed My Name as ANKESH RATHORE, S/o. Kewal Chand Rathore. NT-328282

★ I, KEWAL CHAND PUKHRAJ RATHORE, R/o. 1-1-75, Behind Canara Bank, Gandhi Nagar, Hyd., T.S-500 080. Changed My Name as KEWAL CHAND RATHORE, S/o. Pukhraj Rathore. NT-328282

★ PONNATHOTA PRADEEP, S/o. Sankar Sudhakar Ponnathota, Age: 39 Yrs., R/o. Flat No. 303, Sri Venkateswara Residency, Chandanagar, Hyd-500 050, has wrongly Recorded My Wife Name on My Oassport as TIMMANCHERLA PRIYANKA from TIMMANNACHERLA PRIYANKA for all Records purposes. NT-326110

LOST

★ I, T.BHASKAR, S/o. Late T.Kistaiah, R/o. H.No. 2-2-10, Flat No. 205, 2nd Floor, Surabhi Heaven Apartment, D.D. Colony, Hyderabad-07, Telangana, have Lost My Co-Brother P.SRINIVAS Original Sale Deed Doc.No. 3639 of 1993 and Original Agreement for Construction executed by A.S. Developers & Builders Pvt. Ltd. while shifting My home. If found, Call: 9440660860. NT-97820

★ I, S.C. KARAMBELKAR, S/o. G.H.Karambelkar, R/o. F#301, Sri Sai Maruthi Apartments, SP Colony, Trimulgherry, Secunderabad have Lost My Original Registration Documents No. 4846/1994. If found, pls. Contact: 9082783093. NT-333827

★ I, HAJERA BEGUM, W/o. Mohammed Shahab Uddin, R/o. 19-3-294/68/57/A, Falaknuma, Hyd. Lost My Passport bearing No: E0970194 at SR Nagar Bus Stop on 25/06/2024. 6303770825. NT-339531

★ I, BHASKARARAJU VENKATA RAGHAVENDRA SIVA KUMAR, S/o. B.Venkata Rao, R/o. 8-1-301/25, Lakshminagar Colony, Shaikpet Nala, Hyd., has Lost My Original bunch of before and after Renewal Passport No: H5326496 (before Renewal) while travelling in Cab. If anyone found, please Cont: 9030337712. NT-325863

★ I, JAGDISH CHUNARAM JANGID, S/o. Chunaram Jangid, R/o. H.No. 9-1-124/140, Laxmiguda (V), Rajendranagar (M), R.R. Dist., T.S-500 075. That I have Lost My Original Link Regd. Sale Deed Doct.No. 6974/2007, on Dated 24-09-2007, Regd. at SRO Shamshabad, Lost on Dated 25-06-2024 at Hamidullanagar Area. If any found, please Call: 9966568034. NT-326107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202 | మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126 | ఉప్పల్, తార్నాక : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205